News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :216 | ఖమ్మం | సోమవారం, సెప్టెంబర్ 14, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఫలితాలు కనిపించాలి!

‘బ్రిక్స్ పగ్గాలు చైనాకు.. ఇకపై ఫలితాలు చూపించాల్సిందే’

బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

దిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన

బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని



## రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

- వారి గళాన్ని వినిపిస్తున్నాం.. అందుకే బ్రిక్స్‌పై నమ్మకం
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ




గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

- భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు
- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణికంగా చూపడమేనని వ్యాఖ్య





## రేవంతన్న మాస్ లీడర్

- మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను
- వరంగల్‌లో కార్యకర్తల భేటీలో కొండా సురేఖ దంపతులు కీలక వ్యాఖ్యలు
- కొండా సురేఖను సారీ చెప్పమన్నారని, కానీ అందుకు ఆమె అంగీకరించలేదు
- కాంగ్రెస్‌లోనే ఉంటామని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యం

## పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు వినాయక చవితి శుభాకాంక్షలు



వినాయక చవితి సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

- కీలక దేశాధినేతలతో మోదీ వరుస భేటీలు
- కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు
- ఫిలిప్పీన్స్, ఉగాండా, దక్షిణాఫ్రికా, బురుండి నేతలతో కూడా భేటీలు
- వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్లోబల్ సౌత్‌పై ప్రధానంగా చర్చలు





## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

ప్రజలకు జాతీయ హిందీ దినోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్

భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ భాషలు ప్రతిబింబాలని, అవి దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వానికి అమూల్యమైన ప్రతీకలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఈ నెల 14 వ తేదీన జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. హిందీతో పాటు భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం ద్వారా మన

వివరాలు 2లో..

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం


- రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చింది
- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు
- భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు



హైదరాబాద్

ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం

వివరాలు 2లో..



## బ్యాగు బ్రాండెడే బియ్యమే రేషన్?

- పక్కదారి పడుతున్న సన్నబియ్యం
- రూ.2 లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనం
- పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు
- ఈ నేపథ్యంలోనే బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠా
- పాలిష్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

హైదరాబాద్

పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. కొందరు అక్రమార్కులు అడ్డదారుల్లో బియ్యాన్ని సేకరించి వాటిని మిల్లుల్లో పాలిష్ చేయించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కొందరు ఇదే బియ్యాన్ని సీఎంఆర్‌కు తిరిగి అంటగడుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆగస్టు నెలలో రేషన్

వివరాలు 2లో..

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్
- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన



# బ్యాగు బ్రాండెడే - బియ్యమే రేషన్?

-మొదటిపేజీ తరువాయి

షాపుల్లో ఒకేసారి మూడు నెలల సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. దీంతో ఈ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఈ బియ్యాన్ని ప్రముఖ బ్రాండ్ల పేర్లతో కూడిన సంచుల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి కమర్షియల్ రైస్ బ్రాండ్ల బస్తాల్లోకి రీప్యాకింగ్ చేసి బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. దాదాపు రూ.2 లక్షల విలువ చేసే 56 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. హసన్‌పర్తి మండలంలోని మధుతండా పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 152 బస్తాల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ దాదాపుగా రూ.2.70 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ప్రముఖ బ్రాండ్ల పేరిట విక్రయాలు

కిలో బియ్యాన్ని రూ.10-15కు కొనుగోలు చేసి సింగిల్ పాలిష్ చేస్తున్నారు. ఆపై జైశ్రీరాం వంటి ప్రముఖ బ్రాండ్‌ల సంచుల్లో ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ బియ్యాన్ని కిలో రూ.60-70 చొప్పున మార్కెట్‌లో అమ్ముతున్నారు.

### పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కడ

రేషన్ బియ్యం అనేక రకాల అక్రమ మార్గాల్లో తరలిపోతున్నప్పటికీ జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రీసైక్లింగ్ చేయడం వంటి వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులతో వెలుగు చూస్తున్న అక్రమాల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పనితీరుపై ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రేషన్ ద్వారా పంపిణీ

ప్రభుత్వం మిల్లర్ల నుంచి సన్నధాన్యాన్ని (రా రైస్?) తీసుకుని



పేద ప్రజలకు రేషన్? కింద పంపిణీ చేస్తోంది. అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినకుండా పక్కదారి పట్టిస్తున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ సన్నబియ్యం దందాను రైస్? మిల్లర్లు గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి.
ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని రైస్ మిల్లర్లు ఈ సన్నధాన్యంలో అక్రమాలకు తెరలేపారు. ప్రభుత్వం దగ్గర నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని బియ్యంగా మార్చి ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ కంపెనీలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. వాటిని అధిక ధరలు వస్తుండటంతో ఆ నగదును సొమ్ము చేసుకుంటున్నారు.

### ఫోర్టిఫైడ్ బియ్యం అంటే?

ఫోర్టిఫైడ్ రైస్ అనేవి ప్రత్యేకంగా తయారు చేస్తారు. ముఖ్యంగా పోషకాహార లోపాన్ని భర్తీ చేసేందుకు ఉద్దేశించినవి. వీటిని ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తారు. ముందుగా సాధారణ బియ్యం, నూకలు పిండిగా మారుస్తారు. ఇందులో ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి పోషకాలను ఈ పిండిలో కలుపుతారు. ఆ తర్వాత ఇందులో తగినన్ని నీళ్లు కలిపి ముద్దగా చేస్తారు. అనంతరం యంత్రాల ద్వారా ఈ పిండిని మరలా బియ్యంగా మారుస్తారు. ఇలా తయారు చేసిన బియ్యాన్ని ఫోర్టిఫైడ్ రైస్?గా వర్ణిస్తారు. 100 కేజీల సాధారణ బియ్యంలో ఒక కేజీ ఫోర్టిఫైడ్? రైస్?ను మిక్స్ చేయడంతో అవి తినే వారికి పోషక విలువలు సమృద్ధిగా అందుతాయి.

## ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్

# ఈ వారంలోనే మంజూరు పత్రాలు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లలోని ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని హౌసింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఇళ్లు ఇప్పిస్తామని చెప్పే మధ్యవర్తుల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వద్దని గౌతమ్ సూచించారు. లాటరీలో ఎంపికైన 7,340 మందిలో 6,643 క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ఇప్పటి వరకు 5,521 మందిని అర్హులుగా తేల్చినట్లు తెలిపారు. ఈ వారంలో మిగతా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి కేటాయింపు పత్రాలు ఇవ్వనున్నట్లు గౌతమ్ వెల్లడించారు. లక్కీడ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయిస్తారో లేదా అనే ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

### మధ్యవర్తుల మాయమాటలు నమ్మవద్దు

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు మధ్యవర్తులు మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు, డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. గృహాల కేటాయింపు ప్రక్రియలో మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదన్నారు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో డబ్బులు చెల్లించవద్దని సూచించారు. గృహానికి సంబంధించిన మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, చెల్లింపు గడువు ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

### ఎవరైనా డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయండి

గృహాలు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు



సమాచారం అందించాలని హౌసింగ్ బోర్డు వీపీ గౌతమ్ సూచించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు గృహాల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ tghb.telangana.gov.in? ను సందర్శించవచ్చని, లేదా కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారికంగా జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే నమ్మాలని ఆయన లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

### ఇళ్ల పథకానికి ఎంపిక కాని వారికి డిపాజిట్ చెల్లింపు

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ.10 వేల మొత్తాన్ని హౌసింగ్ బోర్డు వారి ఖాతాలో వేయనుందని బోర్డు వర్గాలు తెలిపాయి. ఇళ్లకు అప్లై చేసే సమయంలో ఒక్కో దరఖాస్తుదారుడు రూ.10 వేలు ధరావతుగా చెల్లించిన విషయం తెలిసిందే. రెవెన్యూ, రవాణా, జీహెచ్ఎంసీ తదితర శాఖల నుంచి తెప్పించుకున్న రిపోర్టుల ఆధారంగా హౌసింగ్ బోర్డు 360 డిగ్రీల ఎంక్వైరీ పేరిట వడపోసి తొలి విడతలోనే చాలా మందిని ఈ పథకానికి అనర్హులుగా తేల్చింది. 16 నియోజకవర్గాలకు మొత్తం 60,720 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సుమారు 40 వేల మందిని అనర్హులుగా తేల్చినట్లు తెలిసింది. ఇప్పుడు వీరందరికీ డబ్బులను తిరిగి తమ ఖాతాల్లో జమ చేయనుంది.

## పోలీస్? కస్టడీకి ఆర్మీ ఆయుధాల చోరీ కేసు నిందితుడు

# పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా తీయనున్న పోలీసులు

సికింద్రాబాద్ బొల్లారం కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం వెలుగుచూసిన వెంటనే అప్రమత్తమైన ఆర్మీ, పోలీసులు, నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఎట్టకేలకు చోరీకి గురైన 10 రోజుల అనంతరం ఆయుధాలను ఇటీవల స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

### 15వ తేదీ నుంచి పోలీస్ కస్టడీ

ఇందులో భాగంగా ఆయుధాల కేసు ప్రధాన సూత్రధారిగా ఉన్న నిందితుడు మల్లేశ్?ను సికింద్రాబాద్? కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నిందితుడికి 7 రోజులపాటు పోలీస్? కస్టడీకి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కోర్టు ఆదేశాలతో ఈనెల 15వ తేదీ నుంచి వారం రోజులపాటు నిందితుడిని పోలీసులు విచారించనున్నారు.

### అసలు కుట్రదారులెవరు :

పటిష్ఠ భద్రత ఉన్న ప్రాంతం నుంచి ఏకంగా ఆర్మీ



ఆయుధాలనే చోరీ చేయడంపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేయనున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కుట్రదారులు ఎవరు? దీని వెనుక ఉన్న ముఠా నెట్?వర్క్? ఏంటి? ఆయుధాలను ఎవరికి ఇవ్వాలనుకున్నారు? వంటి వివరాలను రాబట్టనున్నారు. కేవలం ఒకే కోణంలో కాకుండా, కేసులోని అనుమానితులనూ నిందితుడు మల్లేశ్‌తో ముఖాముఖి కూర్చోబెట్టి ఉమ్మడిగా విచారించాలని పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలాల్లోని తేడాలను బట్టబయలు చేస్తూ అసలు నిజాలను తెలుసుకొనేందుకు పక్కా ప్రణాళికతో వ్యవహరించనున్నారు.

### లోపలి వ్యక్తుల హస్తం ఉందా?

అత్యంత భద్రత కలిగిన ప్రాంతం నుంచి ఆర్మీ ఆయుధాలను బయటకు తీసుకురావడం వెనుక లోపలి వ్యక్తుల హస్తం ఉందా? చోరీ వెనుక మొత్తం ఎంతమంది ఉన్నారనే వివరాలను పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా నిగ్గు తేల్చనున్నారు. నిందితుడు మల్లేశ్? నుంచి లభించే ఆధారాల ఆధారంగా లోతైన దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించారు.
ఈ మొత్తం దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అన్ని వివరాలను ఎన్?ఐఏ సహా ఇతర దర్యాప్తు సంస్థలకు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పోలీస్? కస్టడీలో భాగంగా మరిన్ని కీలక వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

-మొదటిపేజీ తరువాయి

రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నరు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు.
ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు.
"ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు"

## రేవంతన్న మాస్ లీడర్

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్‌లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్?రెడ్డి లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని తానేనని కొండా సురేఖ తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారని, అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, తనకు మంత్రి పదవి వచ్చిందన్నారు. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించానన్నారు.

### అల్లర్లు చేద్దామంటే వద్దన్నాను

మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదని, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారని బాధ ఉందని కొండా సురేఖ అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన అనంతరం అల్లర్లు చేయాలని కొందరు ఫోన్? చేశారని కొండా సురేఖ వెల్లడించారు. కానీ తాను వారిని వారించానని వివరించారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు చెప్పానని, అండగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలని చెప్పారు.

### మళ్లీ మంత్రినవుతా

పదవులు ఇవాళ ఉంటాయి, రేపు పోతాయన్న సురేఖ, ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోమని, ప్రజల్లోనే ఉంటామని, మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ సీట్లు గెలుస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎవరు ఎంత ప్రయత్నం చేసినా వరంగల్? ఈస్ట్? నుంచి తనకే టికెట్? వస్తుందని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వంలోకి వస్తామని, తాను మరోసారి మంత్రి పదవి చేపడతానన్నారు. 'రేవంతన్న లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని నేను. అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, నాకు మంత్రి పదవి వచ్చింది. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించాను. పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదు, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారనే బాధ ఉంది' తాము నమ్మిన రాజశేఖర్‌రెడ్డి కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. గతంలో కొంతమంది తమకు టికెట్ రాకుండా చేశారని, అప్పుడు కాంగ్రెస్‌లో టికెట్ రాకపోతే, కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారని తెలిపారు. అప్పట్లో కేసీఆర్? తమకు అవకాశం ఇచ్చినందుకు నాడు మంత్రిగా ఉన్న వ్యక్తిని ఓడించామన్నారు. నాడు వరంగల్ ఈస్ట్‌లో తాము గెలిచినందునే ప్రజలు ప్రశాంత జీవితం గడిపారని, కొండా మురళి ఉన్నారనే ధైర్యంతో వరంగల్ ఈస్ట్ ప్రజలు ఉండేవారన్నారు. అక్కడ నుంచి పరకాల వస్తే ప్రజలు ఆదరించారన్నారు.

## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

-మొదటిపేజీ తరువాయి

సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భాషలు ప్రజలను అనుసంధానిస్తూ పరస్పర అవగాహన, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం ద్వారా జాతీయ సమైక్యత మరింత బలోపేతం అవుతుందని గవర్నర్ ఆకాంక్షించారు.

## జాగ్రత్త! ఎల్ఈడీ లైట్లు మీ కళ్లను ఇలా దెబ్బతీస్తున్నాయి!



చీకటి పడగానే కొన్ని ఆటో రిక్షాలు, లారీలపై ఉండే ఎల్ఈడీ లైట్లు మిరుమిట్లు గొలిపే కాంతి కనిపిస్తుంది. ఈ వాహనాలు ముందు, వెనుక రెండు వైపులా ప్రకాశవంతంగా మెరుస్తాయి. వాటి వెనుక ప్రయాణించే వాహనదారులకు ఈ తీవ్రమైన కాంతి వల్ల దృష్టికి ఇబ్బంది కలిగి అనేక సమస్యలు ఎదురవుతాయి. వాస్తవానికి ఇలాంటి లైటింగ్ ప్రదర్శనలు చట్టవిరుద్ధం. అలంకరణ కోసం వాహనాలపై అమర్చిన ఎల్?ఈడీ లైట్ల నుంచి వెలువడే కాంతి ఇతర వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ ఎల్?ఈడీ లైట్లు అమర్చిన వాహనం వెనుక ప్రయాణించడానికి ఎవరూ సాహసించకపోవడమే. దాని వల్ల కలిగే అసౌకర్యం ఎంత తీవ్రమైనదో తెలియజేస్తుంది. ఈ లైట్ల వల్ల కంటికి సంబంధించిన అనేక సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీలిరంగు లైట్లు సాధారణంగా అంబులెన్స్‌లపై, అలాగే పోలీస్ కార్లు, ఫైర్ ట్రక్కుల వంటి అత్యవసర వాహనాలపై కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాటిని హైదరాబాద్? రోడ్లపై తిరిగే ఆటో రిక్షాలు, లారీలు, కార్లపై కూడా అమర్చుతున్నారు. ఈ ఎల్?ఈడీల నుంచి వెలువడే నీలిరంగు కాంతి తాత్కాలికంగా దృష్టిని దెబ్బతీస్తుంది. ఈ సమస్యను బ్లైండింగ్ గ్లేర్? లేదా డిజేబిలిటీ గ్లేర్ అని పిలుస్తారు. ఈ ఎల్ఈడీ కాంతి కంటిపై పడినప్పుడు, కనుపాప సంకోచిస్తుంది. దీనివల్ల దృష్టి స్పష్టత అకస్మాత్తుగా తగ్గిపోతుంది. కొన్ని క్షణాల పాటు దృష్టి మసకబారుతుంది. ఇది ప్రధాన రహదారులపై లేదా రద్దీగా ఉండే ట్రాఫిక్‌లో జరిగితే, ప్రమాదాలకు దారితీయవచ్చు. దృష్టి నరాలపై పడి ఒత్తిడి అలసట, తలనొప్పికి కారణమవుతుంది. మైగ్రేన్‌ల వంటి సమస్యలను మరింత తీవ్రతరం చేయగలదు.

### మెలటోనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది

నీలి కాంతి దాని నిర్దిష్ట తరంగదైర్ఘ్య లక్షణాల కారణంగా గాలిలో మరింత తీవ్రంగా చెదరుతుంది. ఇది కనుగుడ్డు లోపల కూడా ఇలాంటి ప్రభావాన్నే చూపుతుంది. ముందున్న దృశ్యాన్ని అస్పష్టం చేసి, వస్తువులు మసకగా లేదా మేఘావృతంగా కనిపించేలా చేస్తుంది. నీలి కాంతికి తరచుగా గురికావడం నిద్రకు కారణమయ్యే హార్మోన్ అయిన మెలటోనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది. ఇది మానసిక ఒత్తిడి, అలసట, కంటి చికాకుకు దారితీయవచ్చు.

# ఎస్టీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

## భారతదేశంలో అందరూ సమానమే .. ఐక్యతతో అభివృద్ధి చేసుకుందాం



**సికె.న్యూస్. గుడిహత్నూర్**
గుడిహత్నూర్ మండలంలోని శాంతపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్టీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. అన్నా మాకు దీపావళి వరకు కమ్యూనిటీ హాల్ కావాలని అడిగిన వెంటనే స్పందించి కచ్చితంగా దీపావళి కంటే ముందే నిర్మిస్తామని తెలిపి వినాయక చవితికి కమ్యూనిటీ హాల్ మాకు అందుబాటులో తీసుకొచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ఐక్యతతో అభివృద్ధి సాధ్యమని కచ్చితంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, ఏ అవసరం ఉన్న అన్నా అని పలకరిస్తే అండగా ఉంటానన్నారు. నాడు కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా చిన్న చిన్న గోండు గూడలను గ్రామ పంచాయతీలుగా మార్చి మావ నాటే మావ రాజ్ నినాదాన్ని నిజం చేశారన్నారు. ఆదివాసులు అభివృద్ధి చెందాలని, వారు అడగకముందే అండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిమ్మప్ప స్వామి దర్శనానికి వచ్చి కారు బోల్తా ముగ్గురికి తీవ్ర గాయాలు...

### హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తింపు



**మల్దకల్ సెప్టెంబర్:13** మల్దకల్ తిమ్మప్ప స్వామి దర్శనం కోసం హైదరాబాద్ నుంచి మల్దకల్‌కు వచ్చిన ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్లి బోల్తాపడటంతో అందులో ఉన్న ముగ్గురు గాయపడినట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసి, వారికి సహాయమందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. గాయపడిన ముగ్గురు హైదరాబాద్‌కు చెందినవారిగా గుర్తించినట్లు సమాచారం. కారు అదుపుతప్పడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాద ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# కాలూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు

గ్రామ అధ్యక్షుడిగా పరిమళ చిన్న దేవయ్య మాదిగ
మండల అధ్యక్షుడు కేతపాగ గోపాల్



**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలను చిన్నంబావి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేతపగా గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో కాలూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంధ్యపోగుల కుర్మయ్య హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలూర్ గ్రామ అధ్యక్షులుగా పరిమళ చిన్న దేవయ్య మాదిగను, ఉపాధ్యక్షులుగా సంపంగి రవీందర్ మాదిగ, సంపంగి నాగరాజు, కార్యదర్శులు సంపంగి విష్ణు, సందెపోగుల నాగేష్, పరిమళ భాను ప్రకాష్, సందెపోగు నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే చిన్నంబావి మండల కమిటీ సభ్యులు మెలకలపల్లి సాములయ్య, ఎమ్మార్పీఎస్ పెద్దమారూర్ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి డి. నరేష్, సలహాదారుడు పగిడాల చిన్న కురుమయ్య పాల్గొన్నారు. ఈ నూతన కమిటీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అభినందనలు తెలిపారు.

# చిన్నంబావి మండల కేంద్రం లో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం

బిజెపి పార్టీ జిల్లా కన్వీనర్ నరేందర్ గౌడ్
జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి
బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య



**సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** చిన్నంబావి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా సంకల్పఅభియాన్ కార్యక్రమాన్ని చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా వనపర్తి జిల్లా కన్వీనర్ నరేందర్ గౌడ్ హాజరయ్యారు. బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పంతో ఈ యాత్రను నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి లక్ష్యంగా పార్టీ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ
సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కన్వీనర్ సంపత్ కుమార్, కో కన్వీనర్ గోపి నాయుడు, బీజేపీ నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు, యువకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. చిన్నంబావి మండలంలో బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపేలా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం కొనసాగింది.

# నీటి సమస్యను తక్షణమే నెరవేర్చిన వెంజర్ల సర్పంచ్ జగన్

- ◆గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా
- ◆సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- ◆పెంజర్లలో సింగిల్ ఫేస్ బోరు మోటర్ ఏర్పాటు



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 13ద** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని వెంజర్ల గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటానని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి నూతన సింగిల్ ఫేస్ బోర్ మోటర్ ను సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల నుండి కాలనీలో నీటి సమస్య ఉందని తెలుసుకున్న వెంటనే మోటార్ బిగించినట్లు సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో పాడెద్దు మృతి



**సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా( పతినిధి: మురళి**
మహబూబాబాద్ ::గూడూరు మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామపంచాయతీలో కొక్య తండకు చెందిన భూక్య దేవ్లా కు చెందిన వ్యవసాయ ఎద్దు భారీ వర్షాలు రావడంతో కరెంటు స్తంభాలు తెగి పడడం జరిగింది కరెంటు తీగలు పాడెద్దు పై పడటంతో కరెంటు షాక్ తో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది వ్యవసాయానికి పనికొచ్చేయెుద్దు చనిపోవడంతో దేవ్లా అనే రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుచున్నాము

# పర్యావరణ పరిరక్షణే మన బాధ్యత



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా**
వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.
పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (ఫ్రూ) విగ్రహాలు, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని సూచించారు. భక్తితో పాటు ప్రకృతిని కాపాడుతూ వినాయక చవితిని నిర్వహించాలని కోరారు.
పచ్చని, పరిశుభ్రమైన వనపర్తి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆకాంక్షించారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి



సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా
వనపర్తి, సెప్టెంబర్ 13: వినాయక చవితి సందర్భంగా జిల్లా పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుశాఖకు సమాచారం అందించి అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ సూచించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ పోలీసుశాఖ నిబంధనలు పాటించాలని కోరారు.
గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను పోలీస్ ఆన్‌లైన్ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, ఎత్తు, మండపం వివరాలు, కమిటీ సభ్యులు, వాలంటీర్ల ఫోన్ నంబర్లు, ప్రతిష్ఠాపన, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయలేని వారు సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.
పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల అనుమతులు, విద్యుత్ కనెక్షన్‌కు విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. షార్ట్‌సర్క్యూట్ నివారణకు నాణ్యమైన విద్యుత్ వైరింగ్‌ను వినియోగించాలని సూచించారు.
మండపాల్లో కమిటీ సభ్యులు, బాధ్యులు, వాలంటీర్ల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, 24 గంటలూ కనీసం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు, తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండపాల వద్ద పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.
పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్‌స్పీకర్లు, డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం అందించాలని, పోలీసు యంత్రాంగం 24 గంటలూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# పండుగ సందడితో వెలిసిపోతున్న చేగుంట: ప్రజల కొనుగోళ్లతో సందడి,



**సెప్టెంబర్ 13 సీ కే న్యూస్ చేగుంట** చేగుంట : శ్రీ విఘ్నేశ్వర వినాయక చవితి పురస్కరించుకుని చేగుంట మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వెలుగుతుంది. చేగుంట గాంధీ స్టాచ్ వద్ద, ప్రధాన రహదారి వెంట శ్రీ వినాయక వ్రత పూజా సామగ్రి, ఏకవింశతి పత్రాలు (పూజా ఆకులు), గరిక, తుమ్మి కూర, తాజా బంతి, చామంతి పూలు, సీతాఫలాలు, వెలగపండ్లు, మామిడి తోరణాల జోరుగా విక్రయాలు సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంత మహిళలు, చిరువ్యాపారులు రోడ్డు పక్కనే దుకాణాలు ఏర్పాటు చేయగా, చేగుంటతో పాటు పరిసర అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజా వస్తువులను కొనుగోలు చేస్తుండటంతో ప్రధాన కూడలి అంతా పండుగ సందడితో కళకళలాడుతుంది.

## విత్తన గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌లి



**సికె.న్యూస్.** ఇచ్చోడవినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా విత్తన గణపతిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారికి ముఖరా కే మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ విత్తన గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని, విత్తన గణపతులను పూజలు చేసిన అనంతరం ఇంటి ఆవరణలో నిమజ్జనం చెయ్యాలని ఇలా చేస్తే విత్తన గణపతి నుండి ఒక మొక్క మొలుస్తుందని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తన గణపతులను ప్రతిష్టించాలని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పిలుపునిచ్చారు.

## మాహి హోటల్ ప్రారంభోత్సవం చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజలకు అందుబాటులో మహి హోటల్ఢ రెస్టారెంట్

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

బైపాస్ లో మహి హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 13**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం సిడి తండ పరిధిలోని బైపాస్ రోడ్ లో నూతనంగా మహి హోటల్ రెస్టారెంట్ నీ ప్రారంభోత్సవం చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితమంటేనే ఎన్నో ఆటుపోట్లు..అన్నిటినీ తట్టుకొని ముందుకు వెళితేనే జీవనం సాగించగలుగుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం నందిగామ మండలంలోని సిడి తాండలో సమీపంలోని బైపాస్ రోడ్డు ఎన్ హెచ్ 44 రోడ్డులో ప్రోపరేటర్ రంజిత్ సింగ్ ఏర్పాటు చేసిన మహి హోటల్ఢ రెస్టారెంట్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో భూమి యజమాని చందర్ నాయక్,సర్పంచులు కొమ్ము కృష్ణ,గబ్రు చౌహాన్,గొర్లపల్లి అశోక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వెంకటేష్ గౌడ్,వార్డ్ సభ్యులు నాయక్,బుజ్జి శంకర్ నాయక్,శ్రీను నాయక్,శాంతి శ్రీనివాస్ నాయక్,నగేష్ నాయక్,లక్ష్మణ్ నాయక్,రాజేష్,మాజీ సర్పంచ్ రాజు,మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి,నాయకులు తులసి రామ్ నాయక్,పి కిషన్ నాయక్,పి రూప్ సింగ్ నాయక్,పి లింబ్య నాయక్,పి గోవిందు నాయక్,విజయ్ నాయక్,రాజ్ గోపాల్,హనుమంత్ రావు, జ్ఞానేశ్వర్,చెన్నకేశవులు,పి రాములు,ఏం మోహన్ బాబు, ఏం రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను -పోరాటాలను స్మరించుకోవడమకాదు

**వారి ఆశయాల సాధన కోసం పోరాటాలకు పునరంకితం అవుదాం**

**గన్నా చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**గరేడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి** సందీప్ నాయక్ గుగులోతు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతోపాటు వారి ఆశయాల సాధన కోసం మనందరం పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈ రోజు గరిడేపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు పోటు ఎర్రమ్మ,పోటు రాఘవయ్య గార్ల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం రజాకార్లకు, భూస్వాములకు, దేశ్ ముఖ్ లు, దొరలకు వ్యతిరేకంగా తుపాకులను చేత పట్టి పోరాటం చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసి ప్రజలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేయటానికి తెగించి పోరాడి వేలాది మంది వీరులు అమరులు అయిన చరిత్ర సిపిఐ పార్టీ దని వారి వారసులుగా మనం కూడా నేడు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై పోరాటాలను నిర్వహించి, వారి ఆశయ సాధన కోసం మనందరం పని చేయాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలను కోరారు.అంతకుముందు మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీని పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు, పోటు సక్కుబయమ్మ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, రంగాపురం గ్రామ సర్పంచ్ కట్ట కళ్యాణి, కుంభం వెంకటి,పగడాల శ్రీనివాస్, బాలశౌరి, నవీన్ చారి, చెవ్వ ఎంకన్న, సాగి వెంకటేశ్వరరావు, జానపటి సైదులు,ప్రధాని సైదులు ఈశ్వర చారి పంగ గోవిందు, సైదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు

## బోథ్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి. అలాపాటి. అచ్చు తానంద రెడ్డి

**గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్.. భక్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం కానుకలి**

**సీఎం రేవంత్‌రెడ్డి గారి నిర్ణయం ప్రజా పాలనకు నిదర్శనం బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్‌రెడ్డి**



**సికె.న్యూస్.బోథ్.**
గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్‌రెడ్డి అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గణేశ్ ఉత్సవాల నిర్వాహకులపై విద్యుత్ బిల్లుల భారం లేకుండా చేయడం ద్వారా ప్రభుత్వం భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు.
గణేశ్ మండపాల నిర్వాహకులు సంబంధిత విద్యుత్ అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందాలని అచ్యుతానంద్‌రెడ్డి సూచించారు. మండపాల వద్ద విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు
తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే మండపాల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లలో ముందుగానే తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడంతో పాటు, భక్తుల భద్రతకు అవసరమైన చర్యలను పోలీసులు మరింత సమర్థంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## 9 ఎకరాల్లో ఎండిన పంట.. మిగిలిన అప్పులు!

**కౌలు రూ.2 లక్షలు.. సాగు ఖర్చు రూ.4 లక్షలు..**

**చివరకు పశువులకు మేతగా మారిన పంట**

**జూరాల నీళ్లు రాక వర్షాభావంతో రైతు కుటుంబానికి తీరని నష్టం**

**సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** చిన్నంబావి మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామంలో రైతు మధుగం మహేష్ యాదవ్ 9 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని ఆశతో మొక్కజొన్న పంట సాగు చేసిన పంట రైతు కుటుంబానికి కన్నీళ్లనే మిగిల్చింది. కౌలు రైతు మధుగం మహేష్ యాదవ్ కుటుంబం, పంట చేతికందకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. 9 ఎకరాల భూమిని కౌలుకు తీసుకోవడానికి రూ.2 లక్షలు, మొక్కజొన్న సాగు కోసం మరో రూ.4 లక్షలు ఖర్చు చేసినట్లు రైతు కుటుంబం తెలిపింది. మొత్తం సుమారు రూ.6 లక్షల పెట్టుబడి పెట్టి పంటపై ఆశలు పెట్టుకున్నారు. అయితే వర్షాలు లేకపోవడంతో పాటు జూరాల కాలువకు సాగునీరు అందక పోవడంతో మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయింది.

**9 ఎకరాల మొక్కజొన్న పంట ఎండింది. కౌలు రైతుకు మిగిలిన అప్పులు**

పంటను కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా నీరు అందకపోవడంతో చివరకు చేసేదేమీ లేక ఎండిపోయిన మొక్కజొన్న పంటను పశువులు, గొర్రెలకు మేతగా ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. పంట చేతికందకపోగా, కౌలు డబ్బులు, వ్యవసాయ పెట్టుబడి కోసం చేసిన అప్పులు కుటుంబంపై భారంగా మారాయి.

**పెట్టుబడి పోయింది.. పంట పోయింది.. అప్పులు మాత్రం మిగిలాయి!**

పంట ద్వారా ఆదాయం వస్తుందని భావించిన రైతు కుటుంబానికి ఇప్పుడు పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఒకవైపు కౌలు భారం మరో వైపు వ్యవసాయ ఖర్చుల కోసం చేసిన అప్పులు దీంతో మధుగం మహేష్ యాదవ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. సాగు నీరు సకాలంలో అందక పోవడం వల్ల తమ లాంటి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం తమ పంట నష్టాన్ని పరిశీలించి పంట నష్టప పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.





## వర్షంలోనూ మర్లపల్లికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**ప్రజా పాలనలో ప్రతి సంక్షేమ పథకం ప్రజల ఇంటికే చేరేలా కృషి చేస్తా -- ఆడే గజేందర్**

**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది**



**సికె.న్యూస్.బోథ్** ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన బారె వనిత రమేష్,ఇప్ప నారాయణ గార్ల కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.53500/- మరియు రూ.27,500 విలువైన చెక్కును ఆదే గజేందర్ గారు వారి ఇంటికి వెళ్లి స్వయంగా అందజేశారు. వర్షం కురుస్తున్నప్పటికీ మర్లపల్లి గ్రామానికి వెళ్లి లబ్ధిదారుల ఇంటి వద్దే చెక్కును అందజేసి వారికి భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.. అనారోగ్యం, వైద్య చికిత్సలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు "ప్రజా పాలనలో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రజల ఇంటి గడప వరకు చేరేలా నా వంతు కృషి చేస్తాను. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తాను" అని ఆడే గజేందర్ పేర్కొన్నారు లితమ ఇంటికి వచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును స్వయంగా అందించిన ఆదే గజేందర్‌కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చెక్కును ఇంటికే వచ్చి అందించిన ఆడే గజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాథోడ్ శీల, ఉప సర్పంచ్ రమేష్,బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కుర్మె మహేందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, ఆత్మ డైరెక్టర్ అబుద్, బోథ్ మండల అధికార ప్రతినిధి అచ్యుత్ రెడ్డి, నాయకులు సాయన్న, అనిల్, సద్దాం, కమలాకర్, నిఖిల్, అరవింద్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాడవాడలా కొలువుదీరనున్న గణనాథుడు

**వినాయక చవితికి ముస్తాబైన మండపాలు**

**రంగురంగుల విద్యుత్ దీపాలు.. ఆకట్టుకునే అలంకరణలు**

**ఉత్సవాలకు సర్వం సిద్ధం చేసిన నిర్వాహకులు**

**యువతలో ఉరకలేస్తున్న ఉత్సాహం**





**సీకే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి,సెప్టెంబర్ 13**
విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆరాధనకు పెద్దేముల్ మండలం ముస్తాబైంది.వినాయక చవితి సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నేడు(సోమవారం) వాడవాడలా గణనాథుడు కొలువుదీరనున్నాడు.గణేష్ ఉత్సవాల కోసం ఇప్పటికే వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.
మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, ఆకట్టుకునే డెకరేషన్లు, వివిధ రకాల థీమ్‌లతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. భక్తులను ఆకట్టుకునేలా మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేపట్టారు.గణేష్ విగ్రహాలను మండపాల్లో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు.

**గణేష్ ఉత్సవాలకు సిద్ధమైన యువత**

వినాయక ఉత్సవాల నిర్వహణలో యువత ఉత్సాహంగా పాల్గొంటోంది.మండపాల ఏర్పాటు, అలంకరణలు, విద్యుత్ దీపాల అమరిక, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన తదితర ఏర్పాట్లలో యువకులు నిమగ్నమయ్యారు.తొమ్మిది రోజుల పాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు,భక్తి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

**గణేష్ ఉత్సవాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం**

వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.గణేష్ విగ్రహాల ప్రతిష్ఠకు ముందు నుంచే భక్తులు, యువతలో సందడి కనిపిస్తోంది.గణనాథుడి నామస్మరణతో పల్లెలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్నాయి.భక్తిశ్రద్ధలతో వినాయకుడిని కొలిచి,తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**భక్తిశ్రద్ధలతో గణనాథుడి సేవలో**

వినాయక చవితి నుంచి నవరాత్రుల వరకు గణనాథుడికి ప్రత్యేక పూజలు,నైవేద్యాలు,భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొనేలా కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి.దీంతో పెద్దేముల్ మండలంలో వినాయక చవితి వేడుకలు భక్తి, ఉత్సాహం, ఆనందాల సమ్మేళనంగా సాగనున్నాయి.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.**



**సికె.న్యూస్.ప్రతినిది.ఆదిలాబాద్** విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని కోరారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు తదితర ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన ప్రదేశాల్లో సురక్షితంగా నిర్వహించాలని తెలిపారు. శ్రీ వినాయకుని కృపాకటాక్షాలతో జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సర్వతోముఖ అభివృద్ధి, శ్రేయస్సు చేకూరాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## పల్లెల్లో మొదలైన గణేష్ ఉత్సవాల సందడి ఆనందం వ్యక్తం చేస్తున్న పిల్లుట్ల రఘు

గారకుంట తండాలో పందిరి ఏర్పాటు చేస్తున్న కేటీఆర్ కమిటీ సభ్యులు



**హుజూర్నగర్ సీకే న్యూస్ ప్రతినిధి** సందీప్ నాయక్ గుగులోతు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో గణేష్ ఉత్సవాల సందడి ముమ్మరంగా సాగుతున్నాయి బిఆర్ఎస్ యువనాయకులు పిల్లుట్ల రఘు నివేజిక వర్గ వ్యాప్తంగా 400 విగ్రహాలు పంపిణీ చేసి ప్రతి గ్రామానికి ఐదేసి చొప్పున విగ్రహాలు ఇచ్చి గ్రామంలో ఉన్న యువతకు ఉత్సాహం నింపారు వినాయక చవితి ఉత్సవాల్లో గ్రామ యువత మహిళలు తొమ్మిది రోజులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఉండాలని అందరినీ ఉచితంగా వినాయక విగ్రహాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి సంతోషం ఎన్ని కోట్లు పెట్టినా రాదని నా నివేజిక వర్గం నివేజిక వర్గం వర్గ ప్రజలు సంతోషమే నా ధ్యేయమని వారి అభివృద్ధి కొరకే ప్రతిక్షణం పాటుపడతానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ కమిటీ సభ్యులు కాంతారావు సందీప్ నాయక్ వీరేందర్ లక్ష్మణ్ అనిల్ నరసింహ బాలాజీ నాగరాజు మణికంఠ సురేష్ నరేష్ నాగార్జున యుగంధర్ ప్రవీణ్ కుమార్ రామన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## రామ్ దేవ్ బాబా సేవా సమితి అధ్యక్షుడు అరవింద మీర్జా ఆధ్వర్యంలో పాదయాత్ర

- మార్వాడీల ఆరాధ్య దైవం రాందేవ్ బాబా
- రాందేవ్ బాబా సేవా సమితి అధ్యక్షుడు అరవింద్ మీర్జా
- 19 సంవత్సరాల నుండి ఈ పాదయాత్ర కొనసాగుతుంది
- సీఐ నాగార్జున రెడ్డిని శాలువాతో సన్మానించిన మార్వాడి సంఘం సభ్యులు
- గతంలో పదిమందితో మొదలుపెట్టిన యాత్ర ఇప్పుడు 500 మందికి చేరింది



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీ కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 13** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మార్వాడీల ఆరాధ్య దైవం రాందేవ్ బాబా అని రాందేవ్ బాబా సేవా సమితి అధ్యక్షుడు అరవింద్ మీర్జా అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో రాందేవ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో రాందేవ్ బాబా జన్మదిన సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ నుండి 500 మందితో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున రెడ్డిని శాలువతో ఘనంగా మార్వాడి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా మార్వాడి సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఈ యాత్ర సుమారు 19 సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ యాత్రలో మార్వాడి సంఘ సభ్యులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పాల్గొంటారని వారు చెప్పారు. ఈ సంవత్సరం భారీ మొత్తంలో అన్ని రాష్ట్రాల వారు కలిసి కొత్తూరు నుండి శివరాంపల్లి వరకు యాత్ర కొనసాగించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాబా రాందేవ్ భక్తులు డీజే పాటలతో పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం సభ్యులు నిర్మల్, డాదిచ్,సజన్లాల్,సంక్ల,మనోజ్, వైష్ణవ్,హరిలాల్ శర్మ,నేమి చంద్, కచ్చు,సునీల్,గాలోత్, ఔర్,దినేష్,శర్మ,కలరామ్,గోదార,అశోక్ పటేల్,మూలారం, పవన్ శర్మ, చేతన్ శర్మ, భీమ్ కుమార్, శ్యామ్,బాన్వర్లాల్,శర్మ,లక్ష్మీకాంత,రాహుల్,సునీల్,సుజిత్,పంకజ్,శంకర్,బుదారం,రామ్ నివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కుల రాజకీయాలు చేయొద్దు రేవంత్ రెడ్డి

- ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిని సభల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం తప్పు
- గడ్డం ప్రసాద్‌కుమార్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలి: దళిత నాయకుల డిమాండ్



**సి.కె. న్యూస్ -- మెదక్ జిల్లా, కొల్చారం, సెప్టెంబర్ 13 (ప్రతినిధి):** ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిని చట్టసభల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదని, మహిళా ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంఆర్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ మాదిగ అన్నారు. కుల రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొల్చారంలో దళిత నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలు, ఎన్నికల హామీలపై ప్రశ్నించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. గడ్డం ప్రసాద్‌కుమార్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందు చావు డప్పు కొట్టడం సమంజసమేనా? అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. మాయ మాటలు కాదు.. పనులు చేసి చూపించాలివరిగుంతం మాజీ సర్పంచ్ నీరుడి లక్ష్మయ్య మాట్లాడుతూ.. బస్సు ఉచిత ప్రయాణం మినహా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇతర హామీలు అమలు కాలేదని ఆరోపించారు. కుల రాజకీయాలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో దళిత బంధు, దళితులకు భూమి, తండాలకు రహదారులు, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు వంటి పథకాలు అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు.

మా డిమాండ్లుగడ్డం ప్రసాద్‌కుమార్‌కు హోంమంత్రి పదవి ఇవ్వాలి. కుల రాజకీయాలకు స్వస్తి పలకాలి.

ప్రజాప్రతినిధులను చట్టసభల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం నిలిపివేయాలి.

ఎన్నికల హామీలను అమలు చేయాలి.

**దళితుల హక్కులను పరిరక్షించాలి.**

"దళితుల హక్కుల కోసం, ప్రజల సంక్షేమం కోసం మా పోరాటం కొనసాగుతుంది."పుర్ర ప్రభాకర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు"మాయ మాటలు కట్టిపెట్టి.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలి."

**నీరుడి లక్ష్మయ్య, వరిగుంతం మాజీ సర్పంచ్**

ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్డ ఆంజనేయులు, వరిగుంతం మాజీ సర్పంచ్ నీరుడి లక్ష్మయ్య, కపల్లి మోహన్ నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు విశ్వంభర్‌రెడ్డి, ఏటిగడ్డ మాలుపూర్ ఉపసర్పంచ్ రాజాగౌడ్, ధన్‌రాజ్, కరెంట్ రాజాగౌడ్, చిన్న రాములు, నింగుల చెన్నయ్య, పాంద్ర వెంకటేశం, అరెకెల నాగయ్య, పాంద్ర శ్రీనివాస్, సిద్ధు, దుర్గాప్రసాద్ గౌడ్, కుక్కునూరు సత్యనారాయణ గౌడ్, పోతంశెట్టిపల్లి సిద్ధిరాములు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులకు రక్షణ ఏది-తుడుందెబ్బ

**ఆదివాసీ హక్కులు బిక్ష కాదు భారత రాజ్యాంగం మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు గుర్తించిన హక్కులు-తుడుం దెబ్బ**

**కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ హక్కులు అమలు చేయడం లో విఫలం-తుడుందెబ్బ**



సెప్టెంబర్ 13 న అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల దినోత్సవం సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి: దుర్గం మురళి : కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ...సెప్టెంబర్ 13 న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల దినోత్సవం (International Day of Indigenous Rights / UNDRIP Anniversary ) గ పాటిస్తారు. ఐక్యరాజ్యసమితి ఆదివాసి ప్రజల హక్కుల ప్రకటన UNDRIP (un declaretion on the rights of indigenous peoples) 2007 సెప్టెంబర్ 13 న ఐక్యరాజ్యసమితి ఈ ప్రకటనను ఆమోదించింది. ప్రపంచ వ్యాప్తంగా 144 దేశాలు ఈ సమావేశం లో పాల్గొని మద్దతు ప్రకటించారు.

UNDRIP ఆదివాసి ప్రజలకు సామూహిక హక్కులు భూమి సహజ వనరులు సంస్కృతి సాంప్రదాయాలు భాష స్వయంపాలన అభివృద్ధి లో భాగస్వామ్యం వివక్షకు వ్యతిరేక రక్షణ వంటి అంశాలకు అంతర్జాతీయ ప్రమాణాన్ని ఏర్పరుస్తుంది ఈ ప్రకటనలలో మొత్తం 46 హక్కులు ఉన్నాయి. అందువల్ల సెప్టెంబర్ 13 కేవలం ఒక వేడుక రోజు కాకుండా ఆదివాసీల హక్కులు చట్టాలు భూమి అడవి సంస్కృతి సాంప్రదాయాలు స్వయంపాలన అంశాలపై ఆదివాసి సమాజంలో అవగాహన పెంచాలని ఈ రోజు ను ఆదివాసి సంఘాలు సంస్థలు పాటిస్తున్నాయి. ఆదివాసి హక్కులు బిక్ష కాదు భారత రాజ్యాంగం మరియు అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు గుర్తించిన హక్కులు జల్ జంగిల్ జమీల్ భాషా సంస్కృతి సాంప్రదాయం స్వయంపాలన గౌరవం సమానత్వం ఇవన్నీ ఆదివాసి హక్కుల పరిరక్షణలో కీలకమైన అంశాలు. సెప్టెంబర్ 13న అధికారికంగా ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరూ వరల్డ్ ఇండి జీనియస్ పీపుల్స్ రైట్స్ డే గా ప్రత్యేకంగా ప్రకటించిందని చెప్పడం కంటే 2007 సెప్టెంబర్ 13 న ఖచీణ=ఞూ ఆమోదించబండిందని చెప్పడం చాలా ప్రత్యేకం ఉంటుంది. భారతదేశంలోని అనేక ఆదివాసి సంఘాలు సంస్థలు ఆ రోజున ఆదివాస హక్కుల దినంగా పాటిస్తున్నాయి.

భారతదేశంలో ఆదివాసి హక్కుల చర్చకు భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 1/70,పేసా చట్టం 1996 ,ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006 ఆదివాసి హక్కులు మరియు ఇతర రక్షణ చట్టాలు ముఖ్యమైనవి ప్రత్యేకంగా 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ఏరియాలో గ్రామసభ ప్రాంత భూమి రక్షణ అటవీ హక్కులు స్థానిక స్వయంపాలన వంటి అంశాలు ఆదివాస హక్కుల ఉద్యమంలో కీలకంగా ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ప్రజల హక్కులు చట్టాలు అమలుచేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి అని ఆదివాసీల హక్కులు చట్టాలు అమలుకాకపోవడం తో ఆదివాసీలు అణిచివేతకు దోపిడీకి గురువుతున్నారు అని ఆవేదన చెందరు.

**ఆగస్టు 09 నీ ఐక్య రాజ్య సమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గ ప్రకటించింది.**

సెప్టెంబర్ 13 ú UNDRIP ( un declaretion on the rights of indigenous peoples ) ఆమోదించిన రోజును ఆదివాసీ హక్కుల దినం గా పాటించిది.

ప్రభుత్వాలు మరియు ఆదివాసి ప్రజల ప్రతినిధుల మధ్య రెండు దశాబ్దాలకు పైగా జరిగిన చర్చలు అనంతరం 2007 సెప్టెంబర్ 13న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆదివాసి ప్రజల హక్కుల ప్రకటన ను ఆమోదించడాన్ని న్యాయానికి మరియు మానవ గౌరవానికి లభించిన విజయంగా మానవ హక్కుల హై కమిషన్ స్వాగతించారు.

ఆదివాసి జీవన విధానం పర్యావరణం అడవులు అక్కడ ఉండే సహజ వనరులు మొదలైన వాటితో ముడిపడి ఉంది కానీ సమాజం వారి హక్కుల నుండి దూరం చేసే సంక్షోభం నుండి వీరిని రక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

1994 లో ఐక్య రాజ్య సమితి ఆగస్టులో 09న ప్రపంచ ఆదివాసి దినోత్సవం గ ప్రకటించింది జరిగింది. కానీ మానవ ఆదిమ జాతుల హక్కులు వాటి రక్షణకై దైవంగా ఆదివాసుల హక్కుల రక్షణకు వారు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఐక్యరాజ్యసమితి స్థానిక ప్రజలపై కొనసాగుతున్న హింస మీద 2006 జూన్ 29న ప్రపంచ మానవ హక్కుల కౌన్సిల్ ఆదివాసీల హక్కుల రక్షణకై ఒక తీర్మానం జరగాలని సూచించింది అప్పుడు మానవ హక్కుల కౌన్సిల్ ఖచీూ లు కలిసి ఆదివాసీల హక్కుల రక్షణకు తీర్మానించాయి. ఈ తీర్మానం ప్రకారం జనరల్ అసెంబ్లీ 2007 సదస్సులో ప్రతి ఏటా సెప్టెంబర్ 13 తేదీ ని ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీ హక్కుల దినం జరుపుకోవాలని ప్రకటించింది. దీనిని వర్కింగ్ గ్రూప్ సమావేశంలో చర్చించి ఆదివాసుల హక్కుల చట్టాలు భాషలు సంస్కృతి సాంప్రదాయాలు ఆదివాసులు వివక్ష నుండి స్వతంత్రత పొంది శాశ్వతంగా స్వేచ్ఛ పొందడానికి అమలు చేయవలసిన ముఖ్య అంశాలను వెల్లడించింది. దీనిలో ఆదివాసీల కోసం 46 హక్కులను కల్పించారు.

కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు మల్లెల రాము రాష్ట్ర ఉపాధ్యాలు తుడుందెబ్బ, పూనేం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, మల్లెల సారయ్య తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి, తుడుందెబ్బ నాయకులు మల్లెల లక్ష్మన్, సిద్దబోయిన లక్ష్మి నారాయణ,బంగారి నరేష్ ఉప సర్పంచ్ మొండ్రాయి గూడెం జీపీ,ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు బంగారి విజయ్,తుర్స మధు,మోకాళ్ళ కృష్ణ,తాటి అనిల్,ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు గుమ్మడి లక్ష్మి నారాయణ ఆదివాసీ రచయిత, వాసం నర్సయ్య, బంగారి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన మడపల్లి భాస్కర్ గౌడ్

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామంలో ఆడుప వెంకన్న నాగమణి దంపతుల మనవడు మరియు మనవరాలు పొట్టు వెంట్రుకలు మరియు అన్న ప్రసన్న వేడుకకు హాజరై న ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదపల్లి భాస్కర్ గౌడ్నామవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి శ్రీనివాసరావు ధర్మకర్తలు కొమిని రామారావు బండి తిరపయ్య పెద్దగండ్ల వెంకటనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూత్రపు రాంబాబు బండి శ్రీనివాసరావు ఎస్.కె దస్తగిరి చిన్నారులను నిండు మనసుతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వారు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని మనసారా ఆకాంక్షిస్తూ దీవించడం జరిగింది



# మధిర 100 పడకల ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం.. రోగుల అవస్థలు!

- మధిర లో సగం సెలైన్ కింద కారుతున్నా పట్టించుకోని సిబ్బంది.. 'రెండు చుక్కలేగా' అంటూ హెడ్ నర్స్ వెటకారం
- ఇది నా డ్యూటీ కాదు' అంటూ తప్పించుకుంటున్న వైద్యులు
- ఉప ముఖ్యమంత్రి భట్టి నియోజకవర్గం కేంద్రం మధిరలో అధ్వానంగా మారిన ప్రభుత్వ వైద్యం..
- ఫొటోలకే పరిమితమైన కలెక్టర్ తనిఖీలు.. వైద్యం శూన్యం!
- నిన్నే 100 పడకల ఆసుపత్రి సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



**మధిర సెప్టెంబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.**
మధిర నియోజకవర్గ కేంద్రం మధిరలో పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్య ధోరణి పరాకాష్టకు చేరింది. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చిన రోగులను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న తీరుపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
సెలైన్ కింద కారుతున్నా పట్టని నర్సింగ్ సిబ్బందిఆసుపత్రిలో కనీస సేవల పట్ల సిబ్బంది ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం రోగుల ప్రాణాలతో చెలగటం.అనారోగ్యంతో వచ్చిన ఓ రోగికి సెలైన్ బాటిల్ ఎక్కిస్తుండగా, అది సగం వరకు కిందకు కారిపోతున్నా గమనించని దుస్థితి నెలకొంది. రోగి బంధువులు విషయాన్ని గుర్తించి వార్డులో ఉన్న నర్సును అడగ్గా, అక్కడికి వచ్చిన హెడ్ నర్స్ సమస్యను సరిదిద్దాల్సింది పోయి ఎదురు దాడికి దిగడం విస్మయానికి గురిచేసింది. "ఏమి.. రెండు చుక్కలేగా కింద పడేది, దానికింత గొడవా?" అంటూ నిర్లక్ష్యంగా, వెటకారంగా సమాధానం చెప్పడంతో రోగులు, వారి బంధువులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

**ఓ డాక్టర్ను ప్రశ్నించగా**
'నా డ్యూటీ కాదు' అంటూ వైద్యుల దాటవేత
నొప్పి, బాధతో అల్లాడుతూ చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన బాధితులను పరీక్షించడంలో వైద్యులు తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.
"ఇది నా డ్యూటీ కాదు, వేరే డాక్టర్ వస్తారు వారినే అడగండి" అంటూ బాధ్యతారహితంగా సమాధానం ఇస్తూ దాటవేస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో వచ్చినా నిమిషాల వ్యవధిలో చికిత్స అందించాల్సిన వైద్యులే ఇలాంటి సమాధానాలు చెప్పడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనాన్ని పెంచుతోంది.

**ఫొటోలకే పరిమితమైన అధికారుల పర్యటనలు**
వంద పడకల ఆసుపత్రి విస్తరణ, మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులు పర్యటనలు చేయడం, ఆసుపత్రి ప్రాంగణంలో ఫొటోలు దిగి వెళ్లడానికే పరిమితమవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సమీక్షలు లేకపోవడంతో ఆసుపత్రిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని, అధికారుల పర్యటనల వల్ల ఫలితం శూన్యంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు.

**డిప్యూటీ సీఎం నియోజకవర్గంలోనే ఈ దుస్థితా?**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలోనే ప్రభుత్వ ఆసుపత్రి ఇంత దారుణంగా మారడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## హెల్పింగ్ హోమ్ నుండి ఆశ్రమానికి దానం - దాతల వితరణకు "అభినందనలు" ఆదరణ సేవా ఫౌండేషన్ కు దుస్తులు, సామానులు పంపిణీ



**మధిర సెప్టెంబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర లో మానవత్వం –పరిమిళించే, మంచిమనసుకు "స్వాగతం " అన్న సినీ కవి మాటలు నిజం అంటున్నారు, ప్రముఖ సంఘ సేవకులు లంకా కొండయ్య, ప్రముఖ సంఘ సేవకురాలు మైలా నిస్సీ. ఆదివారం ఉదయం స్థానిక అజాద్ రోడ్ లో లంకా సేవా ఫౌండేషన్ నిర్వాహకులు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం, హెల్పింగ్ హోమ్ ద్వారా వివిధ దయార్ద హృదయులు వితరణ చేసిన బట్టలు, సామానులను ఈరోజు ఉదయం ఎంతో వ్యాయప్రయాసలతో ఆదరణ ఫౌండేషన్ స్వచ్ఛందంగా నడుపుతున్న వృద్ధులు, మానసిక వికలాంగులు కేంద్రంనందు లంకా కొండయ్య చేతుల మీదుగా నిస్సికి అందజేసీ పంచి పెట్టినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మధిర నియెజకవర్గ ప్రజలు ప్రముఖులు మానవసేవే భగవంతుడు సేవ అని సామజిక సేవకులను ప్రోత్సహిస్తూ... మేమున్నామని.... మీకేమి కాదని... కొండంత చేయూత నివ్వటం మాకు బలం అని వారు దాతలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు మీడియా ముఖంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తమ వంతుగా భాగస్వామ్యమై ఆ భగవంతుడు కృపకు పాత్రులు ఐన ప్రముఖ ఆర్య వైశ్య పెద్దలు సీనియర్ న్యాయవాది మాజీ మధిర పంచాయతి చైర్మన్ తూములూరి కృష్ణారావు, మా మిత్రులు ఆర్యవైశ్య సహోదరులు వేముల శ్రీనివాసరావు పల్ల పోతుల నర్సింహా రావు తదితరులు, రైతు కుటుంబాలు, రాజకీయ నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయ బృందం ఇంకా అనేక మంది సహృదయంతో కొండయ్య గృహం వద్ద చేర్చగా వాటిని పలు నిరుపేద కుటుంబంలకు ఉచితంగా వితరణ చేస్తున్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఏలే చంద్రశేఖర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ వినాయక చవితి సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మీడియా ద్వారా మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే శ్రీ వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించి ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు.వినాయకుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.విద్యార్థులు విద్యలో, యువత తమ లక్ష్యాల్లో విజయాలు సాధించాలని గణనాథుడిని ప్రార్థించారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగి అభివృద్ధి, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు.పండుగ సందర్భంగా భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీ గణేశుడిని ప్రార్థించారు. శ్రీ వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి మరింత పెరగాలని ఏలే చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

# విజయవంతంగా ముగిసిన గణేష్ చిత్రలేఖన పోటీ..

**గణేష్ చిత్రలేఖన పోటీకి విశేష స్పందన.. భారీగా పాల్గొన్న విద్యార్థులు**



**మధిర సెప్టెంబర్ 13(సికె న్యూస్) ప్రతినిది.**
భక్తి సంప్రదాయాలు సమాజంలో ప్రతిబింబించేలా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ మల్లాది వాసు, ప్రధాన కార్యదర్శి సునీత బ్రహ్మారెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు
మధిర శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ చిత్రలేఖన పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో న్యాయ నిర్ణయతల ద్వారా గెలుపొందిన వారికి ప్రైస్ లను అందజేశారు.
ఈ సందర్భంగా గణేష్ డ్రాయింగ్ కాంపిటీషన్లో విద్యార్థులు ఉద్దేశించి మల్లాది వాసు మాట్లాడుతూలక్షలు వెచ్చించి ఆడంబరాలు వద్దు.. సాంప్రదాయాలతో విద్యార్థుల భవితకు బాటలు వేద్దాం!గణేశ్ ఉత్సవ కమిటీలకు ఆదర్శవంతమైన సూచన.. పేదలకు సాయం చేస్తేనే దేవుడి ఆశీస్సులు!వినాయక చవితి పండుగ అంటే భక్తి, ఏకాగ్రతలకు ప్రతీక. కానీ, ప్రస్తుత రోజుల్లో గణేశు డిని ఏర్పాటు చేసినప్పటి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవ కమిటీలు పది నుంచి పదిహేను లక్షల రూపాయల వరకు కేవలం డీజేలు, భారీ ఊరేగింపుల కోసమే ఖర్చు చేస్తున్నాయి. లక్షల కొద్దీ డబ్బును ఇలా వృధా చేసే బదులు, అదే ఖర్చుతో సమాజానికి ఉపయోగపడే సత్కార్యాలు చేస్తే ఎంత బాగుంటుందని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సునీత బ్రహ్మారెడ్డి తో పాటు కమిటీ నిర్ణయం చాలా అభినందనీయం. భగవంతుడికి నిజమైన సేవ అంటే ఏమిటి అనే ఆలోచన ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతోంది.

**విద్యార్థులకు అండగా నిలుద్దాం**
డీజేల హోరుకు, ఆడంబరాలకు ఖర్చు చేసే బదులు విద్యార్థులకు, చదువుకోవాలనే తపన ఉన్న వారికి ఆర్థిక సహాయం చేస్తే వారి జీవితాల్లో వెలుగులు నింపిన వారవుతారు.
మధిరలో ఎంబీబీఎస్ లాంటి ఉన్నత కోర్సుల్లో సీటు సాధించి, ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ఉత్సవ కమిటీలు అండగా నిలిస్తే.. వారు జీవితంలో స్థిరపడిన తర్వాత జీవితాంతం మిమ్మల్ని, మీ సంస్థను గుర్తుపెట్టుకుంటారు.
భవిష్యత్తులో ప్రతిభను ప్రోత్సహించే వేదికగా మండపాలు,మండపాల వద్ద కేవలం కోలాహలం మాత్రమే కాకుండా, విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, నృత్య పోటీలు నిర్వహించాలి. దీనివల్ల వారిలో దాగిన ప్రతిభ వెలుగులోకి వస్తుంది.
పిల్లలనుద
ఉత్తేజపరిచే ఇలాంటి కార్యక్రమాలు చేపడితే, ఆ కమిటీ వారిని సమాజం కూడా ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుంది.**ఆ దేవుడి ఆశీస్సులు**భారీ విగ్రహాల కోసం, డీజేల కోసం లక్షలు కుమ్మరించి, వృధా ఖర్చులు చేస్తే ఏమి లాభం లేదు.అలాంటి సేవా దృక్పథం ఉన్న కమిటీ సభ్యులకు దేవుడు ఎల్లవేళలా ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడు.మారుతున్న కాలంతో పాటు మన ఉత్సవాల నిర్వహణ శైలి కూడా మారాలి. ఆడంబరాలకంటే ఆపన్నుల సేవయే పరమావధిగా ఉత్సవ కమిటీలు ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కందుల తానేష్ గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 13.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘము గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా, మండల ప్రజలకు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆయన కోరారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.విద్యార్థులు, యువత మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని అన్నారు.భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు.వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని గణనాథుడిని ప్రార్థించారు.ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణేశుడిని ఆరాధించి ఆయన కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.శ్రీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో మండల, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కందుల తానేష్ గౌడ్ కోరారు.

## వైభవంగా విజయకుమారి,పవన్ కళ్యాణ్ వివాహ రిసెప్షన్



మధిర లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు

**మధిర సెప్టెంబర్ 13(సికె న్యూస్ )ప్రతినిధి.**
మధిర : మధిర మండలంలోని దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఆదివారం తాళ్ళూరి విజయకుమారి,బొగ్గవరపు పవన్ కళ్యాణ్ల వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.ఇల్లందులపాడు గ్రామానికి చెందిన తాళ్ళూరి రాధాకుమార్ – సీత దంపతుల కుమార్తె విజయకుమారికి,వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన బొగ్గవరపు చిన్ననాగేశ్వరరావు – అనిత దంపతుల కుమారుడు పవన్ కళ్యాణ్ తో, గత నెల ఆగస్టు 30న ఘనంగా వివాహం జరిగింది.వివాహానంతరం నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు మధిరలో ఈ రిసెప్షన్ వేడుకను ఏర్పాటు చేశారు.ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్నాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు,నాయకులు ఎస్.నాగేశ్వరరావు, కరివేదసుధాకర్ సామినేని రమేష్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మత్కేపల్లి సర్పంచ్ కంచం ద్రౌపది.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మత్కేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపది లి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోదా సంపతి కుమారికి ?26,500, సంకెళ్ల శేషగిరిరావుకు ?24,500 కటికాల ఉపేంద్రమ్మకు ?13,500 చొప్పున, మొత్తం ?64,500 విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ కంచం కోటేశ్వరరావు ఉపసర్పంచ్ పగడాల పుల్లమ్మ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకెళ్ల పాపారావు నర్సంశెట్టి చలమయ్య బోలికొండ మధు బోలికొండ వెంకటనారాయణ బండి నారాయణ , పెనుగొండ వీరయ్య వార్డు సభ్యులు కొల్లి కవిత పాల్గొన్నారు.పేద మరియు అవసరంలో ఉన్న కుటుంబాలకు వైద్య సహాయం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంపై ఈ సందర్భంగా లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంద నరసింహ ముదిరాజ్.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13..** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బీజేపీ పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ వినాయక చవితి సందర్భంగా మండల, జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మీడియా ద్వారా మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే శ్రీ గణేశుడిని భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆయన కోరారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఐకమత్యంతో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.విద్యార్థులు విద్యలో, యువత తమ లక్ష్యాల్లో విజయాలు సాధించాలని గణనాథుడిని ప్రార్థించారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్న విఘ్నాలు తొలగి సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.భక్తితో పాటు సేవాభావాన్ని పెంపొందించుకుని సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు.మండల, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని శ్రీ వినాయకుడిని ప్రార్థించారు.శ్రీ గణేశుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని మంద నరసింహ ముదిరాజ్ ఆకాంక్షించారు.

## గంధం మల్ల నరసింహకు ఘన సన్మానం.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13..** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంధం మల్ల నరసింహను మాజీ ఎంపీటీసీ సాయిలు మారెమ్మ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గంధం మల్ల నరసింహను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని పలువురు నాయకులు అభినందించారు.పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లింగరాజుపల్లి గ్రామ శాఖ నాయకులు అధ్యక్షులు బొడిగే నరసింహ పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి దశరథ, వేములకొండ ధర్మకర్త వెంకటేష్ హాజరయ్యారు.అలాగే కొత్తపల్లి నరసింహ, బొడ్డుపల్లి మహేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.వార్డు సభ్యులు గంగాధరి నరసింహ, గంగాధర్ యాదయ్య పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సౌటా అరుణ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఆరే ధర్మారెడ్డికి వాకిటి అనంతరెడ్డి నివాళి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మామగారు ఆరే ధర్మారెడ్డి ఇటీవల పరమపదించారు.సూర్యాపేట సమీపంలోని ఆయన స్వగ్రామంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆరే ధర్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ధర్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఆరే ధర్మారెడ్డి సేవలను, ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.దశదినకర్మ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొన్నారు.పలువురు నాయకులు ఆరే ధర్మారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు.వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సంతాపం వ్యక్తం చేసినారు .

## తుర్క కాశ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ సైదులు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్క కాశ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీ షేక్ సైదులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, సంఘం సభ్యులు షేక్ సైదులుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సంఘం అభివృద్ధికి ఆయన నాయకత్వం ఎంతో దోహదపడుతుందని వారు ఆకాంక్షించారు.సంఘ సభ్యుల సంక్షేమానికి ఆయన మరింతగా సేవలందించాలని కోరారు.సమాజంలోని సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని సూచించారు.సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సభ్యుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని పలువురు కోరారు.షేక్ సైదులు నియామకం పట్ల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు షేక్ సైదులు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని షేక్ సైదులు తెలిపారు.

# ఏన్కూరులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఎనిమిది మందిపై కేసు నమోదు.. రూ.7,290 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ




**ఏన్కూరు సెప్టెంబర్ 13 2026:** కల్లూరు సబ్ డివిజన్ పరిధిలోని ఏన్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గార్లఒడ్డు గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు చేపట్టిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు.పేకాట స్థావరం వద్ద వారి వద్ద నుంచి రూ.7,290 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, ఏడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ఘటనకు సంబంధించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టారు.ఈ వివరాలను కల్లూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వసుంధర యాదవ్ ఐపీఎస్ వెల్లడించారు. సబ్ డివిజన్ పరిధిలో అక్రమ పేకాట, జూద కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని ఆమె తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు పేకాట, జూదాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి కార్యకలాపాల సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఏసీపీ సూచించారు.

# మున్నూరు కాపు సంఘం సభ్యత్వం నమోదుకు వెబ్సైట్ ఆవిష్కరణ

-- కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు కేటాయించాలి...

--మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య




**సి కే న్యూస్ , సెప్టెంబర్ 13:** తెలంగాణ మున్నూరు కాపు సంఘం ( పటేల్స్) సభ్యత్వాన్ని తీసుకోవాలని, తద్వారా జనాభా ఎంత ఉందో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తమ కుల జనాభా మొదటి స్థానం నుండి 5వ స్థానానికి పడిపోయిందని , తమ జనాభాను చూపించడం లేదని అన్నారు. దీనివలన రాజకీయంగా వెనుకబడిపోయామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమకు న్యాయం జరుగుతుందని భావించామని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నేటి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సంఘం వెబ్సైట్ ద్వారా సభ్యత్వం తీసుకోవాలని కోరారు.. మున్నూరు కాపులలో 8 కులాలను చేర్చాలని కొంతమంది ప్రయత్నిస్తే దానిని అడ్డుకున్నామన్నారు. ఒక్కరు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోకపోతే తమ కుల జనాభా ఐదు నుండి 10వ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా తాము తిరస్కరించిన ఎనిమిది కులాల వారు సభ్యత్వం తీసుకుంటే గ్రామ, మండల కమిటీల ద్వారా విచారణ జరిపించి అవసరమైతే తీసివేస్తామన్నారు ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ప్రకటించిందే తప్ప నిధులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం వెబ్సైట్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మున్నూరు కాపు సంఘం నాయకులు రాపర్తి శరత్, మాటేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన భీమిడి మహేందర్ రెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వర్కుడు పెల్లి గ్రామం.కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న భీమిడి మహేందర్ రెడ్డి వినాయక చవితి సందర్భంగా మండల, జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

విఘ్నాలను తొలగించే శ్రీ గణేశుడిని భక్తిశ్రద్ధలతో పూజించి ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు.


వినాయకుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

శ్రీ గణేశుడి ఆశీస్సులతో మండల, జిల్లా ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భీమిడి మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు.



## ఇచ్చోడ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్ కుమార్




**సికె.న్యూస్.ఇచ్చోడ** హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగం నుంచి ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్ కుమార్ ఇచ్చోడ నూతన ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన కే. నరేష్ మల్టీజోన్-1 హైదరాబాద్ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు ఇచ్చోడలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపేందుకు కృషి చేస్తానని నూతన ఎస్‌హెచ్‌ఓ వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## స్నేహానికి నిదర్శనం... మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన పాఠశాల స్నేహితులు



**పెబ్బేరు సెప్టెంబర్13 (సి కే న్యూస్)**తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటారు పాఠశాల బాల్యమిత్రులు. వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన మహేష్ ఇటీవల రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. 1998--99 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన ఆయన బాల్యమిత్రులు కలిసి వారి కుటుంబానికి పిల్లల పేరు మీద 3లక్షల రూపాయలు డిపాజిట్ 10వేలు నగదు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేసి తమ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా తమ బాల్యమిత్రుడి పిల్లల చదువుల కోసం ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన ఈ చర్యను స్థానికులు అభినందించారు.ఇలాంటి సహకారం నిజమైన స్నేహానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.ఐ

## నరసింహపురం గ్రామం, నన్నక చిన్న లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించిన చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం నరసింహపురం గ్రామానికి చెందిన నన్నక చిన్న లచ్చయ్య తేదీ 03-09-2026న మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. వారి సతీమణి నన్నక రంగమ్మ ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న వారు:కన్నెబోయిన గోపి యాదవ్ చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమాజీ మడిపల్లి భాస్కర్ గౌడ్ ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌కొప్పుల గోవింద రావు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి.బందెల నాగార్జున మత్కేపల్లి సొసైటీ డైరెక్టర్ . యండపల్లి శ్రీనివాసరావు - చింతకాని చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్‌శేషగిరి రావు కాంగ్రెస్ పార్టీ నాయకులువారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాము.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మామిడి సత్తిరెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంవినాయక చవితి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి జిల్లా, మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.విఘ్నాలను తొలగించే శ్రీ గణేశుడిని భక్తిశ్రద్ధలతో పూజించి ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు.వినాయకుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.శ్రీ గణేశుడి ఆశీస్సులతో జిల్లా, మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మామిడి సత్తిరెడ్డి ఆకాంక్షించారు.

# లచ్చగూడెంలో డీజే సీజ్..

● ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఎస్ ఐ జి నరేష్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.సెప్టెంబర్ 13 చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో అదివారం రాత్రి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డీజే సౌండ్‌పై చింతకాని ఎస్ ఐ నరేష్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి డీజే ని సీజ్ చేశారు.డీజే నిర్వాహకులు గోగుల నాగరాజు,గంగుంట్ల రాము అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.మండలంలో డీజే నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవని నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి అని పోలీసులు తెలిపారు.అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని చింతకాని ఎస్ ఐ జి నరేష్ హెచ్చరించారు.ఇటీవల కాలంలో డీజే సౌండ్స్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి లచ్చగూడెం గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఎస్ ఐ నరేష్ దృష్టికి తీసుకొచ్చారు ఇట్టి చర్యలో భాగంగా డీజే సౌండ్స్ ను చెక్ పెట్టే విధంగా చర్యలు చేపడుతుండటంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పులి భయంతో తట్టేపల్లి రైతుల్లో ఆందోళన





● పెద్ద శబ్దాలతో రైతుల్లో భయాందోళనలు
● శ్రీ అంబురామేశ్వర ఆలయ పరిసరాల్లో 'పులి' గుబులు
● ఆలయ పరిసరాలలో తట్టేపల్లి గ్రామస్తుల ఆరా
● అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి

సీకే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి,సెప్టెంబర్ 13:వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తుందన్న అనుమానాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.అడవిలో ఆదివారం మధ్యాహ్నం పెద్ద శబ్దాలు వినిపించడంతో రైతులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అయితే పులి సంచారం ఇప్పటివరకు అధికారికంగా నిర్ధారణ కాలేదు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. తట్టేపల్లి పరివాహక ప్రాంతంలోని శ్రీ అంబరామేశ్వర స్వామి దేవాలయం పరిసరాల్లో కొంతకాలంగా వన్యప్రాణుల సంచారం ఉంటుందని చెబుతున్నారు. ఆదివారం జయరాం తండా (ఓ)కు చెందిన కొంతమంది రైతులు పశువులను మేత కోసం అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లిన సమయంలో మధ్యాహ్నం సుమారు ఒంటి గంట ప్రాంతంలో అడవిలో పెద్ద శబ్దాలు వినిపించినట్లు తెలిపారు.అనూహ్యంగా వినిపించిన శబ్దాలతో అప్రమత్తమైన రైతులు అక్కడ పులి లేదా ఇతర వన్యప్రాణి సంచరిస్తుందేమోనన్న అనుమానంతో వెనుదిరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు.ఈ విషయం చుట్టుపక్కల గ్రామాలకు తెలియడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు, పశువులను మేతకు తీసుకెళ్లేందుకు, ముఖ్యంగా ఒంటరిగా అటవీ ప్రాంతం వైపు వెళ్లేందుకు జంకుతున్నారు.

**ఆలయ పరిసరాల్లో తట్టేపల్లి గ్రామస్తుల ఆరా**

అడవిలో పెద్ద శబ్దాలు వినిపించాయన్న సమాచారం తెలియడంతో తట్టేపల్లి గ్రామస్తులు శ్రీ అంబురామేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో ఆరా తీశారు. ఆలయం చుట్టుపక్కల అటవీ ప్రాంతంలో ఏవైనా వన్యప్రాణుల ఆనవాళ్లు ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించారు.అయితే పులి సంచరించినట్లు నిర్ధారించే ఆధారాలు ఇప్పటివరకు లభించలేదని స్థానికులు పేర్కొన్నారు.అనూహ్యంగా వినిపించిన శబ్దాలతో అప్రమత్తమైన రైతులు అక్కడ పులి లేదా ఇతర వన్యప్రాణి సంచరిస్తుందేమోనన్న అనుమానంతో వెనుదిరిగినట్లు తెలిపారు.

**అధికారుల పరిశీలనకు డిమాండ్**

అడవిలో వినిపించిన శబ్దాల వెనుక కారణం ఏమిటన్నది స్పష్టంగా తెలియకపోవడంతో అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.అవసరమైతే అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వన్యప్రాణుల సంచారంపై పరిశీలన చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పులి సంచారం నిజమేనా? లేక ఇతర వన్యప్రాణుల కారణంగానే శబ్దాలు వినిపించాయా? అనే విషయంపై అటవీశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.అప్పటివరకు రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

# గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే...



గట్టు సెప్టెంబర్:13: గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలొ భాగంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకలను అందజేశారు ఎమ్మెల్యే కి లబ్ధిదారులు చాకలి కర్రెమ్మ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.నూతన ఇందిరమ్మ ఇడ్లను ప్రారంభించి లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలొ గొర్లఖాన్ దొడ్డి సర్పంచ్ శేఖమ్మ, మాజీ గ్రంధాలయం చైర్మన్ జంబూ రామన్ గౌడ్ మాజీ తిమ్మప్ప, సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, నారాయణ, సిద్దప్ప, మమ్మద్ నరసింహులు చాకలి నరసింహులు చాకలి రాముడు తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా బత్తిని మధుసూదన్



సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:వనపర్తి పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా బత్తిని మధుసూదన్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మధుసూదన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బిరెడ్డి వెంకట్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాషెట్టి శ్రీనివాసులు, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ యాదవ్, కౌన్సిలర్ విజయ్, యువమోర్చా అధ్యక్షుడు అరవింద్, గోపీనాథ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఖలీల్, ఐటీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'చంద్రబాబు వాటర్‌మెన్ కాదు.. క్వార్టర్‌మెన్'



**మంచి నీరు ఇవ్వలేదు.. మందు మాత్రం ఇస్తున్నారు**

**స్థానిక సంస్థల ఎన్నికలకు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి**

**విశాఖలో పార్టీ నేతల విస్తృత సమావేశం**

విశాఖపట్నం: సీకే న్యూస్ చంద్రబాబు వాటర్‌మెన్ కాదు.. క్వార్టర్‌మెన్.. మంచి నీరు ఇవ్వలేదు.. మందు మాత్రం ఇస్తున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. విశాఖ నగరంలోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఆదివారం తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. రీజనల్ కోఆర్డినేటర్లు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, కేకే రాజు, వరుదు కళ్యాణి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రభుత్వ వైఫల్యాలపై సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ మూడు రోజులకు ఒకసారి మంచి నీరు ఇస్తున్నారని, వేలాది బోర్లు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. మంచి నీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం ఉంటే ఎంత.. పోతే ఎంత? అని ప్రశ్నించారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఎండాకాలంలో మంచి నీటి పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తూ, మంచి నీటి సమస్యను పరిష్కరించడంలో చంద్రబాబు విఫలమయ్యారని మండిపడ్డారు.

**చంద్రబాబు నైజం యూజ్ అండ్ త్రో పాలసీ: కన్నబాబు**

కురసాల కన్నబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ అయితే వైయస్ఆర్‌సీపీది వెన్ను చూపని పార్టీ అని పేర్కొన్నారు.

యాదవ సామాజిక వర్గానికి చెందిన సాధారణ మహిళను వైయస్ జగన్ జీవీఎంసీ మేయర్‌గా చేశారని, అదే సామాజిక వర్గానికి చెందిన మహిళను చంద్రబాబు మేయర్ పీఠం నుంచి దించేశారని తెలిపారు. చంద్రబాబు నైజం యూజ్ అండ్ త్రో పాలసీ అని పేర్కొన్నారు.

రిషికొండపై భవనం కడితే తప్పుడు ప్రచారం చేశారని, కూటమి పాలనలో విశాఖ నగరంలో కొండలను పిండి చేస్తున్నారని ఆరోపించారు. రూపాయికి చాక్లెట్ కూడా రాదని, అలాంటిది ఎకరా భూమిని 99 పైసలకు ఇచ్చేస్తున్నారని పేర్కొన్నారు.

మూడు రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చేవాడు వాటర్‌మెన్ ఎలా అవుతారని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన మోసాన్ని గడప గడపకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెన్షన్లు తీసుకునే వారిని చంద్రబాబు తాగుబోతులుగా చిత్రీకరిస్తున్నారని, పేకాట ఆడే వారికి డీఎస్సీలో ఉద్యోగాలు ఇచ్చారని కన్నబాబు ఆరోపించారు.

**అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారు: వరుదు కళ్యాణి**

వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం కోసం రూ.2.40 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, మూడేళ్లలో కేవలం రూ.32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**స్థానిక ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి: కేకే రాజు**

విశాఖ నగర వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు కేకే రాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

వైయస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. చెప్పిన హామీల కంటే ఎక్కువగా వైయస్ జగన్ అమలు చేశారని, విశాఖకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు.

యాదవులకు విశాఖ మేయర్ పదవిని వైయస్ జగన్ ఇచ్చారని, జీవీఎంసీలో కీలకమైన పదవులను బడుగు, బలహీన వర్గాలకు అందించారని కేకే రాజు వివరించారు.

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు



సి. కె,న్యూస్ చింతకాని ప్రతినిధి చింతకాని గ్రామంలో ఆడపు వెంకన్న నాగమణి దంపతుల మనవడు మరియు మనవరాళ్ల పుట్టు వెంట్రుకలు మరియు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని గ్రామం టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. పొనుగోటి రత్నాకర్ తేనె శ్రీనివాసరావు వాడు ప పరుశురాంఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను మనసారా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లు ఉన్నత చదువులు చదువుకోవాలని మనసారా ఆశీర్వదించటం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ అకృత్యాలను ప్రజలు గమనిస్తున్నారు

# కార్యకర్తలంతా రెండేళ్లు కష్టపడితే వచ్చేది బీఆర్ఎస్సే

**మేడేపల్లిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ భరోసా**

**భారీ కాన్వాయ్ తో ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు**



ముదిగొండ సెప్టెంబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.మధిర కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన లో శాసనసభ సమావేశాల ద్వారా అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలేయాలని వెళుతున్న శాసనసభ్యులు శాసనమండలి సభ్యులను పోలీసుల ద్వారా అడ్డుకున్న ప్రభుత్వ అకృత్యాలను ప్రజల గమనిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ తీవ్రంగా విమర్శించారు తన అనని మాటలను స్పీకర్ గారికి ఆపాదిస్తూ విషయనంతటిని పక్కదారి పట్టించిన ప్రభుత్వానికి ప్రజలే తగు గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు రెండేళ్లు మన కార్యకర్తల కష్టపడి పనిచేస్తే అధికారం మనదేనని ఆయన మనోధైర్యాన్ని ఇచ్చారు ప్రజా సమస్యలపై అలుపు ఎరగకుండా పోరాటాన్ని సల్పాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ గారు పాటుపడిన విషయాలను ఇటీవల శాసనసభ సమావేశాల సందర్భంగా జరిగిన పరిణామాలను కార్యకర్తలకు కులం కుశంగా వివరించారు లిసరస్వతి